# అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, నవంబర్ 17: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి సూచించారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జూనియర్ కళాశాలల అధ్యాపకులకు, విద్యార్థులకు ఓటరు అవగాహన కోసం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ శిబిరంలో పాల్గొన్న డీఈవో పమేలా సత్పతి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో ప్రలోభాలకు లొంగకుండా పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోలేనప్పుడు ప్రశ్నించే హక్కును కోల్పోతామన్నారు. శిబిరంలో పాల్గొన్నవారంతా మరికొంతమందికి ఓటు హక్కు గురించి వివరించాలని కోరారు. నిజాయితీతో ఓటింగ్ జరగడంలో తగు పాత్ర వహించి, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామాచారి, జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

**బీయూలపై ఆర్వోల ద్వారా అవగాహన**

బ్యాలెట్ యూనిట్లపై పోలింగ్ సిబ్బందికి ఆయా సెగ్మెంట్ల రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పార్టీల నాయకుల సమక్షంలో కరీంనగర్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ఒక్కో బ్యాలెట్ యూనిట్ ద్వారా 16 మంది అభ్యర్థులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉందని, కరీంనగర్, హుజూరాబాద్‌లో అంతకుమించి అభ్యర్థులు బరిలో నిలచారని వెల్లడించారు. ఈరెండు చోట్ల రెండేసి బ్యాలెట్ యూనిట్లు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా, జిల్లాలో నిల్వ ఉన్న 1003 బీయూలకు ర్యాండమైజేషన్ నిర్వహించి, కరీంనగర్‌కు 488, హుజూరాబాద్‌కు 382 కేటాయించినట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌లో ర్యాండమైజేషన్ సీరియల్ నంబర్ ఆధారంగా వేరు చేసి పంపిణీ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. రెండు బీయూల ఏర్పాటుపై ఆర్వోల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్వో పవన్‌కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు సత్తినేని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, మిల్కూరి వాసుదేవరెడ్డి, ఎస్కే సిరాజ్ హుస్సేన్, గాలి అనిల్‌కుమార్, కల్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు భారీ భద్రత

- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా దారి మళ్లింపు
- బందోబస్తులో 1500 మంది పోలీసులు

రాంనగర్, నవంబర్ 17: జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివస్తారని ముందే ఊహించిన పోలీసు యంత్రాంగం భద్రత ఏర్పాట్ల కోసం 1500 మంది పోలీసులను రంగంలోకి దింపింది. భూపాలపల్లి, సిరిసిల్ల, వరంగల్ జిల్లాకు చెందిన పోలీసులు మూడు సభల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సభలకు ఉదయం నుంచి పోలీసులు దారి మళ్లింపు చేపట్టారు. సభా ప్రాంగణానికి చేరుకునే వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేసి ప్రజలు, కార్యకర్తలు సభ ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాటు చేయడంతో పాటు వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దారి మళ్లింపు చేపట్టారు. చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించిన సభకు కూడా అంతే స్థాయిలో పోలీస్ శాఖ భద్రత ఏర్పాట్లు చేపట్టింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన సభ కోసం జిల్లా పోలీసులతో పాటు వరంగల్ పోలీసులు కూడా భద్రతా చర్యల్లో పాలు పంచుకున్నారు. జిల్లా అంతటా సీఎం కేసీఆర్ సభ కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. మూడు నియోజకవర్గాల్లో చేపట్టిన ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్ కావడంతోపాటు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



నల్లగుంటపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# మంత్రి గంగులకు మద్దతుగా ప్రచారం

కరీంనగర్ రూరల్, నవంబర్ 17: మండలంలోని చేగుర్తి, మందలపల్లి, ఎలబోతారం, ఇరుకుల్ల, నగునూర్, జూబ్లీనగర్, చెర్లభూత్కూర్, చేగుర్తి, దుర్శేడ్, నల్లగుంటపల్లి, దుబ్బపల్లి, చామనపల్లి, బహ్దుర్‌ఖాన్‌పేట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేగుర్తిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఖాదీ వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 17: కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 30వ తేదీ వరకు ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ కరీంనగర్ మేనేజర్ బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు ధరించి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

## అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 17: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరా లు పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండ సామి సూచించారు. శుక్రవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థుల రోజువారీ అకౌంట్లను తనిఖీ చేశారు. క్రిమినల్ ఆంటిసిడెం ట్స్, సీ-విజిల్, సువిధ, ఎంసీఎంసీ తదితర అంశాల గురించి సిబ్బందికి వివరించారు. మొదటి తనిఖీకి రానివారికి 24 గంట ల్లోగా నోటీసులు జారీ చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ ప్రత్యేకాధికారి స్వప్న, నోడల్ అధికారి రామకృష్ణ, తదితరులున్నారు.

## చిట్ ఫండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

విద్యానగర్, నవంబర్ 17: నగరంలోని పద్మనగర్‌లో ఉమ్మడి జిల్లా రిజిస్టర్ చిట్ ఫండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హెచ్ రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీ నర్సింగరావు, గౌరవాధ్యక్షులు రొంటాల రాజిరెడ్డి, కే వేణుమూర్తి, జిల్లా అధ్యక్షులు పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చీటి సత్యనారాయణరావు, కోశాధికారి ఎల్లంకి రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్ రామ్మోహన్‌రావు, కోమల్ రెడ్డి, అనంతరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రకాంత్, జాయింట్ సెక్రటరీ ఆర్ రామ్ రెడ్డి, హరీశ్, శ్రీనివాస్, కే రాజు, ఆర్ సంతోష్ కుమార్, ఆర్ సుభాష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు అనిల్‌కుమార్, సీహెచ్ చంద్రశేఖర్, ప్రశాంత రావు, తిరుపతిరావు, సమ్మయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సురేశ్‌బాబు, నవీన్ కుమార్, గోపాల్ రావు , చరణ్ కుమార్, శ్రావణ్ కుమార్, రమణా రెడ్డి సుదర్శన్‌రెడ్డి, వివిధ కంపెనీల డైరెక్టర్లు, మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు

## విద్యార్థికి అభినందన

కమాన్‌చౌరస్తా, నవంబర్ 17: రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్స్ అండ్ ట్రేనింగ్ సెంటర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కళోత్సవ్ పోటీల్లో పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థి అప్పనగారి హరిశేషు ప్రతిభ చూపింది. గాత్ర సంగీత పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. హరిశేషుతో పాటు గైడ్ టీచర్లు వడిగెపల్లి రంగాచార్యులు, జితుమణి శర్మను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేశ్, వీయూఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్త రాము, గైడ్ టీచర్లు రంగాచార్యులు, జితుమణి శర్మ పాల్గొన్నారు.

# సొంత గూటికి 'సావనపెల్లి'

- కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన రసమయి బాలకిషన్



రాకేశ్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, నవంబర్ 17: సీనియర్ నాయకుడు సావనపెల్లి రాకేశ్ శుక్రవారం మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో సొంతగూటికి (బీఆర్ఎస్) చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే రసమయి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రసమయి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ వారిని అధిష్ఠానం ఎప్పుడూ మరిచిపోదన్నారు. పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలకు తప్పకుండా పార్టీలో భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ చైర్మన్ చింతపెల్లి వేణు రావు, సర్పంచులు ముత్యం అమర్, గొడిసెల జితేందర్, సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పొన్నం శేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాగల శ్రీనివాస్, బత్తిని విప్లవ్, దయ్యాల రామకృష్ణ, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.